## విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలపరిధి గవ్వలపల్లిలో విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్‌ను జిల్లా కార్యదర్శి శ్యామ్ సోమవారం ఆవిష్కరించారు. తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రవీందర్, మహేష్, శ్రీశైలం, నరేష్, లక్ష్మణ్, నర్సింలు, రాజు, శేఖర్, దేవరాజ్, హరిలాల్‌లు పాల్గొన్నారు.

## కేతకి ఆలయంలో బిజెపి జాతీయ నాయకుడి పూజలు

**ఝరాసంగం, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకిసంగమేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం బిజెపి జాతీయ నాయకులు మురళీధరన్ దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో మురళీధరన్ పాద సంప్రోక్షణ చేసుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా మురళీధరన్‌ను ఆలయ అర్చకులు ఆశీర్వచనాలుచేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌పాటిల్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి



ప్రజావాణిలో మాట్లాడుతున్న తహసీల్దార్ మాలతి

**చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మాలతి తెలిపారు. సోమవారం తహసీల్ధార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించగా ప్రజలనుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.

## గ్రామాలకు సిఎస్ఆర్ నిధులు ఇప్పించండి

**-మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు**



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు

**హత్నూర, మార్చి 23, ప్రభాతవార్త:**
హత్నూరమండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధుల నుండి ప్రతి గ్రామపంచాయతీకి రూ.10 లక్షలు కేటాయించేందుకు కృషిచేయాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, లింగాపూర్ సర్పంచి చార్ల మణిదీప్, సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జి, టిపిసిసి ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి మండల సర్పంచులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు స్పందించిన ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి సిఎస్ఆర్ నిధులు అందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వార్డు సభ్యులకు శిక్షణ షురూ



మండల పరిషత్‌లో వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం దృశ్యం

**న్యాల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:**
గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఇంచార్జి ఎంపిడిఓ నరేష్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో రానున్న 5రోజులపాటు మండలపరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లోని వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం శిక్షణ కార్యక్రమానికి హాజరైన వార్డుసభ్యులకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలను వార్డుసభ్యులకు కట్టబెట్టిందని, బాధ్యతల నిర్వహణకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల వార్డు సభ్యులు, ఎంపిఓ సౌజన్య పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంచార్జి కమిషనర్‌గా బి.గణేష్‌రెడ్డి

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బి.గణేష్‌రెడ్డి సోమవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు ప్రజలకు సక్రమంగా అందేలా ప్రత్యేకదృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. పట్టణాభివృద్ధికి సంబంధించి ప్రాధాన్యత క్రమంలో చర్యలుతీసుకుని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్‌తో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలి

**-సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ, ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**

**నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజులు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్లానర్ దుర్గయ్యకు మున్సిపల్ సిబ్బందితో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సీలలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉంది. కానీ జీఓలో పేర్కొన్న కేటగిరీలవారీ వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించకపోవడంతో కార్మికుల సమస్యలకోసం నేడు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పుష్ప, నర్సాపూర్ అధ్యక్షులు రాములు, నాయకులు అనిత, అశోక్, శంకర్, అనిత పాల్గొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమ వద్దే వద్దు



పరిశ్రమ వద్దంటూ ఆందోళన చేపడుతున్న కామారం గ్రామస్థులు

**చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని కామారం గ్రామస్థులు డిమాండ్‌చేశారు. సోమవారం మండలపరిధి కామారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 103లో నిర్మిస్తున్న టైర్ల పరిశ్రమ వద్ద ఆందోళన చేపట్టి, నిర్మాణపనులను అడ్డుకున్నారు. పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేయవద్దని, పరిశ్రమ అనుమతులు రద్దుచేయాలని గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, పరిశ్రమ యజమాన్యం మాత్రం పనులు ఆపడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ శివారులో పరిశ్రమ ఉందని, దాని కాలుష్యం వల్ల గ్రామస్థులందరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పరిశ్రమ చుట్టూ ఉన్న పరిసరాలలో పంటలు పండటంలేదని, దుర్వాసన వస్తుందని తెలిపారు. అధికారులకు ఈవిషయంపై ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## పాఠశాల గోడకు అడ్డుగా ఉన్న రేకుల షెడ్డు తొలగించాలి



పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి అడ్డుగా ఉన్న రేకుల షెడ్డు

**చిన్నశంకరంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి అడ్డుగా ఉన్న రేకులషెడ్డును తొలగించాలని మిర్జాపల్లి గ్రామస్థులు కోరారు. మండలపరిధి మిర్జాపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రేకులషెడ్డు అడ్డుగా ఉందన్నారు. గోడనిర్మాణ పనులు చేపట్టడానికి ఇబ్బందిగా ఉందని, వెంటనే ఈ రేకుల షెడ్డును తొలగించి పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులను చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సుల్తాన్‌పూర్ జెఎన్టీయులో టెక్నో ఫెస్ట్ ప్రారంభం

**-నేడు వార్షికోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు**



సుల్తాన్‌పూర్ జెఎన్టీయులో టెక్నో ఫెస్ట్ ప్రారంభం అయిన దృశ్యం

**చౌటకూరు, మార్చి 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 14వ టెక్నికల్ 2026 ఫెస్ట్ ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలకు మొదటిరోజు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. విశ్వనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఆయావిభాగాలకు సంబంధించిన ఇన్నోవేషన్స్‌లను ప్రారంభించారు. ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాలను ఈ మారు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఏడాది కాలం పాటు తాము చదువుకున్న తమ డిపార్ట్‌మెంట్లకు సంబంధించి ప్రాజెక్టులరూపంలో తయారుచేసి ప్రదర్శన ఇచ్చారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఎర్త్‌క్వేక్ రెసిస్టెంట్ బిల్డింగ్ దాని పనితీరు, భూకంపాలు సంభవించినప్పుడు భవనాలు ఎలా తట్టుకోవాలో ఆవిష్కరణలో విద్యార్థులు ప్రదర్శించారు. ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లకు సంబంధించి ఈ నెల 24న మరిన్ని ఈవెంట్‌లు జరుగనున్నాయి. 24న ఫెస్ట్ ఉత్సవాల ముగింపు ఉండటంతో ఈ రోజు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముగింపు రోజున నేటి యువత రేపటి భారత దేశానికి నాంది కావాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విశ్వనాథరాజు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**-జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి ఎం.హేమలత**

**నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఇరువర్గాలను రాజీ కుదుర్చుకొనుటకు పోలీసులు సహకరించాలని జూనియర్ సివిల్ జడ్జ్ అండ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయమూర్తి ఎం. హేమలత అన్నారు. జాతీయలోక్ అదాలత్‌ను పురస్కరించుకొని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాల మేరకు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయనున్నందున కేసులపరిష్కారానికి పోలీస్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ రాజీ చెయ్యదగ్గ కేసులలో కక్షిదారులకు రాజీ కుదుర్చుకొనుటకు చట్టబద్ధంగా సహాయాన్ని అందించాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొనుటకు నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.బాల్‌రెడ్డి, ఎజిపి డి.శ్రీధర్‌రెడ్డి, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్‌రెడ్డి, కౌడిపల్లి ఎస్ఐ ఎస్.అమర్, చిలిపిచెడ్ ఎస్ఐ నర్సింలు, ఎక్సైజ్ ఎస్ఐ బి.అరుణ, శివంపేట్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయిలు, నర్సాపూర్ హెడ్ కానిస్టేబుల్ సంతోష్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ ఎస్.మధుశ్రీశర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్.స్వరూపరాణి, న్యాయవాది, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
అనారోగ్యాల బారినపడి ఆసుపత్రుల్లో చికిత్సచేయించుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిదని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని 150 మంది నిరుపేదలకు సిఎం సహాయ నిధి కింద 58 లక్షల 87 వేల 500 రూపాయలు మంజూరుకాగా ఆచెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా నిరుపేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి పథకాల ద్వారా పేదప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్ సుధీర్‌గౌడ్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



బిజెపి నాయకులను అరెస్టు చేసిన చిరాగ్‌పల్లి పోలీసులు

**జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:**
రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిజెపి నాయకులను చిరాగ్‌పల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఆయా పోలీసుఠాణాలకు తరలించారు. ఈసందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ జగన్ మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన 6 గ్యారంటీలను వెంటనే అమలుచేయాలని, రైతుభరోసాను అందరికీ అందచేయాలని, విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్‌చేశారు. పోలీసులు అరెస్టుచేసిన వారిలో బిజెపి జిల్లా కౌన్సిల్‌సభ్యులు జగన్, జిల్లా కార్మికసభ్యులు జగన్నాథ్, నాయకులు పాండు, స్వామి, ఓంకార్, జరప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు



బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు దృశ్యం

**పుల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:**
చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను సోమవారం పోలీసులు అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన 6గ్యారంటీలను అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ బిజెపిపార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వడంతో పుల్‌కల్, చౌటకూరు మండలాల్లోని బిజెపి నాయకలను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పల్లె ప్రభుకుమార్‌గౌడ్, బచ్చుగూడెం ప్రవీన్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని అణిచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తంచేశారు.

## అసెంబ్లీ ముట్టడికి ముందు బిజెపి కార్యకర్తల అరెస్టులు

**-ప్రభుత్వంపై బిజెపి నాయకుల ఘాటు విమర్శలు**



బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన దృశ్యం

**రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఉమ్మడి రామాయంపేట మండలానికి చెందిన బిజెపి కార్యకర్తలను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా శాంతియుతంగావెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి అరెస్టులు తమపోరాటాన్ని ఆపలేవని స్పష్టంచేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద్వవైఖరిని విమర్శిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి శాంతియుతంగా అసెంబ్లీకి వెళ్తున్న బిజెపి కార్యకర్తలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా తమను కూడా పోలీసులు అడ్డుకోవడం బాధాకరమని, ఇది శోచనీయమని అన్నారు. ఇటువంటి అక్రమ అరెస్టులు బిజెపిని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలువరించలేవని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింతబలంగా ప్రశ్నిస్తామని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బిజెపి ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి, వారికోసం పనిచేస్తుందని నాయకులు స్పష్టంచేశారు. అరెస్టయిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు దమ్మయ్యగారి భానుచందర్, నాయకులు దయానందరెడ్డి, పోచమ్మల కన్నయ్య, కటికె కార్తిక్, శంకర్ తదితరులున్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్

**-బిజెపి ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి**



హౌజ్ అరెస్టయిన అంజిరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

**రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, ప్రశ్నించే గొంతులను నొక్కేస్తోందని పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి ఆరోపించారు. బిజెపి పార్టీ పిలుపు మేరకు శాసనసభ ముట్టడి నేపథ్యంలో రామచంద్రాపురంలోని తన నివాసంలో అంజిరెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరుపై అంజిరెడ్డి అసహనం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, ఆరాచక, కమిషన్ల పాలన సాగిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు చేసిన హామీలను అమలుచేయకుండా ప్రజలను దగాచేస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## వీరంగం సృష్టించిన గంజాయి బ్యాచ్

**అత్తాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
గంజాయి బ్యాచ్ వీరంగం సృష్టించిన ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం అత్తాపూర్‌లోని ఓ ఇంటి ముందు గంజాయి బ్యాచ్ కూర్చుని దర్జాగా గంజాయి సేవించారు. తమ ఇంటి వద్ద గంజాయి సేవించవద్దని మందలించడంతో ఒక్కసారిగా గంజాయి బ్యాచ్ రెచ్చిపోయి కత్తులతో దాడులకు దిగారు. కత్తితో వీపుపై పొడచడంతో ఓ వ్యక్తికి కత్తి వీపులోనుండి దూసుకుపోయి విరిగిపోయింది. అంతటితో ఆగకుండా పెట్రోల్ పోసి ఇంటి డోర్లుకు నిప్పటించి పారిపోయారు. బాధితుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తుచేపట్టారు.

## సమాజంలో సమానత్వాన్ని పెంచేది విద్య

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**-విద్యాభారతి పాఠశాలలో రూ.20లక్షల భారీవిరాళం**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 23, ప్రభాతవార్త:**
విద్య అనేది మనిషిజీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనమని సమాజ అభివృద్ధికి, వ్యక్తిగత ఎదుగుదలలో విద్య కీలకపాత్ర పోషిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలోగల విద్యాభారతి పాఠశాలలో 20 లక్షల రూపాయల సొంతనిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీసంప్రదాయాలు, జాతీయవిలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధిని పెంపొందించడంలో విద్యాభారతి సంస్థల కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని విజ్ఞప్తిచేశారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్‌ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి సంస్థ దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, భారతీ విద్యాసమితి అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, కార్యదర్శి రవి, టప్ప కుమార్, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిని వాటర్‌ట్యాంక్ ప్రారంభోత్సవం



మిన్పూర్‌లో మిని వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మిన్పూర్‌లోని 3,4,7వ వార్డు ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామసర్పంచి పట్లోళ్ల లక్ష్మీచెన్నారెడ్డి ఏర్పాటుచేసిన మిని వాటర్‌ట్యాంక్‌లను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి రమేష్, ఎఈ నాగశౌర్య, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు సార నాగమణియాదయ్య, అయ్యవారి లలితరాములు, శైలజనవీన్, బిఆర్ఎస్ యూత్ నాయకులు సుభాష్‌రెడ్డి, డాక్టర్ యాదగిరి, అయ్యవారి రవీందర్, సారా రాజు, కడారి జంకయ్య, తలారి గంగయ్య, సార భగవంతు, జంగారి వరప్రసాద్, గంగారపు నిఖిల్‌లు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సిర్గాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని జమ్లాతండాలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా మండల పశువైద్య అధికారి డాక్టర్ జెస్సీ క్రాంతి మాట్లాడుతూ పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక వేయించుకుని పశువులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య వివరాలను ఇకపై డిజిటల్ వ్యవస్థలో పొందుపరుస్తున్నట్లు సర్పంచి విస్లావత్ పార్వతిబాయి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి విస్లావత్ పార్వతిబాయి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ వర్ధంతికి రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పట్టణ సిఐ శివలింగం

**జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:**
భగత్‌సింగ్ 95వ వర్ధంతిని పురస్కరించుకుని సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని పట్టణ సిఐ శివలింగం ప్రారంభించారు. రక్తదాన శిబిరానికి సిఐటియు కార్యకర్తలు, కార్మికులు పెద్దసంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ శివలింగం మాట్లాడుతూ, రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు**



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

**నర్సాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో వీరోచిత పాత్ర పోషించిన వ్యక్తి భగత్‌సింగ్ అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా కోశాధికారి నర్సమ్మ, జిల్లాకమిటీ సభ్యులు శుక్కుర్, నాయకులు పుష్ప, పోచయ్య, మాణిక్యం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

**గజ్వేల్ టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:**
పశువుల, జీవాలలో రోగ నిరోధక శక్తిని పెంచేందుకే నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నట్లు గజ్వేల్ పశువైద్య సహాయసంచాలకులు డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లిలో మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిలర్ కాముని మురళి, సిబ్బంది హాజీ, నేతలు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు, కార్యవర్గం

## హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ ఏర్పాటు

**గజ్వేల్ టౌన్, మార్చి 23 (ప్రభాతవార్త):** గజ్వేల్ హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీని గజ్వేల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఆకుల నరేష్‌బాబు, అధ్యక్షులుగా డాక్టర్ మంద సాయి నాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ మీలాశ్రీధర్, కార్యదర్శిగా అమర నాగేందర్, సహాయ కార్యదర్శులుగా డాక్టర్ నాగేందర్, ఆదిమూలం నారాయణ, జగ్గయ్యగారి శ్రీనివాస్, కోశాధికారిగా బాశెట్టి విష్ణులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్‌బాబు మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం, సంస్కృతి, సమాజం అన్నారు. ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం గజ్వేల్‌లోని ఐటిసి మైదానంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గజ్వేల్ హిందూ సమ్మేళన సమితి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు




పోలీసులు అరెస్టు చేసిన బిజెపి నాయకులు

**హత్నూర, మార్చి 23, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై బీజేపీ ఇచ్చిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న నాయకులను సోమవారం పోలీసులు ముందుస్తు అరెస్టులు చేశారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్రతిగౌడ్ ఆరోపించారు. బిజెపి నాయకులను హత్నూర పోలీస్‌స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అరెస్టయినవారిలో బీజేపీ మండల అధ్యక్షులు నాగప్రభుగౌడ్, నాయకులు బిట్ల మహేష్ హనుమంత్ మల్లేష్ రాజేష్ పొట్లగల్ల శంకర్ నాగరాజుగౌడ్ పెంటయ్య శ్రవణ్ రాకేష్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రజల సహకరించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీకొమురయ్య



మాట్లాడుతున్న మున్సిపల్ చెర్‌పర్సన్ దండి లక్ష్మీకొమురయ్య

**హుస్నాబాద్ రూరల్, మార్చి 23, ప్రభాతవార్త :** పట్టణంలోని ఐదో వార్డు హనుమాన్‌నగర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పుర పాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం చెత్త విభజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించాలని, తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. అలాగే ఇళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పొడి చెత్తను రీసైక్లింగ్ సెంటర్‌కు పంపించి, తడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారు చేసి మొక్కలకు ఉపయోగించుకోవచ్చని చెప్పారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన సేంద్రియ ఎరువును వార్డు ప్రజలకు చూపించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మరవిందర్, కౌన్సిలర్లు బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆర్‌పి వాణి శ్రీ, అంగన్వాడీ టీచర్ తిరుమల, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



ఇందిరమ్మ ఇంటినిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ రాణిసురేష్

**గుమ్మడిదల మార్చి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సర్పంచ్ రాణి సురేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి సురేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన పేదలకు గృహ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ పోచయ్య, వార్డుసభ్యులు కుమార్, ఆంజనేయులు, రాము, అశోక్‌గౌడ్, మంజుల, రజిని, రాజేందర్, బొడ్డు పద్మ, కృష్ణ, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అలుగులను ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

### ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రాజేందర్

**హత్నూర మార్చి 23, ప్రభాతవార్త :** హత్నూర మండలం చందాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లకుంట, బోడకుంట అలుగు, కట్టలను ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు తలాలి రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం దౌల్తాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ సాగునీటి వనరుల రక్షణ పై రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రత్యేక కార్యాచరణ చేపడుతుండగా, చందాపూర్ గ్రామం పరిధిలో కుంటల అలుగులు కట్టలు, ధ్వంసం చేసి రోడ్లు వేయడంతో పాటు సిసి రోడ్లు ను వాళ్ళ అవసరాలకు కనుగునముగా మార్చుకుంటున్నారని, ఈ విషయంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న రాజేందర్

# 2029లో నీ పార్టీ గెలిచేదిలేదు... సిఎం అయ్యేది లేదు

### బిఆర్ఎస్



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త :** నంగునూర్ మండలం నర్మేట గ్రామం నుంచి సిఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీతోపాటు శంకుసాపన చేసిన అభివృద్ధి పనులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే నిధులు మంజూరు చేసిందని సిఎం రేవంత్‌రెడ్డి నర్మేట పర్యటనకు వచ్చి ఒరగబెట్టిందేమిలేదని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, బిఆర్ఎస్ నాయకులు గుండు భూపేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధిపనులకు రూ.1070 కోట్ల నిధులు మంజూరు చేస్తే రేవంత్ రెడ్డి సిఎం కాగానే నిధులన్ని నిలిపి వేశారని మండి పడ్డారు. నర్మేట బహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి అన్ని అబద్దాలు మాట్లాడారని సిఎం మాట్లాడిన అబద్దాలపై జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద చర్చకు సిద్దమని సవాల్ విసిరారు. సిఎం రేవంత్‌రెడ్డి స్థాయిని దిగజార్చుకొని రాజకీయాలు చేస్తున్నారని మానుకోవాలన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేట నియోజకవర్గంలో నిలిపివేసిన అభివృద్ధి పనుల నిధులు రూ.1070 కోట్లు వెంటనే విడుదల చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. నర్మేటలో నిర్మించిన ఆయిల్ ఫాంను ఫ్యాక్టరీని చూసి ఈర్ష్య పెంచుకొని ఇదే ఫ్యాక్టరీని కొడంగల్ నిర్మించాలని వేదికపై ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. 2029లో నీవు నీ పార్టీ గెలిచేది లేదు.. ముఖ్యమంత్రి అయ్యేది లేదన్నారు. 2029లో ప్రజలు నీకు నీ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్దమవుతుంటే సిద్దిపేట నుంచి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని మాట్లాడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కూర మాణిక్యరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి, సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, లింగంగౌడ్, మోహన్ లాల్, పూజల చిన్నా, మెరుగు మహేష్, రాజేందర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.




అచ్చాయిపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

## అచ్చాయిపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

**ములుగు, మార్చి 23(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ ఎన్ఎస్ఎస్ యూనిట్ అచ్చాయిపల్లి గ్రామ సర్పంచ్ బుర్కల మమత కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉచిత సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించే ఈ శిబిరంలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పరిసరాలను, వీధుల్లో, పార్కులో చెత్తను సేకరించారు. జీవ విచ్ఛిన్న వ్యర్థాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేశారు. జీవ విచ్ఛిన్న వ్యర్థాలను గ్రామంలోని కంపోస్ట్ యూనిట్‌కి తరలించి కంపోస్టింగ్ చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌సిఆర్ఐ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ఎస్. శ్రీనిధి, అచ్చాయిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

**గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):** ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని టిపిటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం గిరిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం సంతాప సభకు హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి కళాకారుడు గోసి, గొంగడి వేసుకొని బాధ్యత నిర్వర్తించారని, ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ సాంస్కృతిక వారధిని ఏర్పాటుచేసి కొంత మంది కళాకారులకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, వాస్తవంగా రాష్ట్రం కోసం కొట్లాడిన ప్రజా కళాకారులను విస్మరించడం తగదని అన్నారు. కళాకారులు కుటుంబాలను పోషించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కళాకారుడు మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు ఎల్లయ్య, కళాకారులు సిద్ధులు, ప్రవీణ్, స్వామి, పద్మ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### -గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**వర్గల్, మార్చి 23 (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండగా, గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలలో రూ.5.41 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామంలో సర్పంచ్ చెన్నయ్యతో కలిసి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, మురికికాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, ఉపసర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు రక్తపరీక్షలు

**కొండపాక, మార్చి 23, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లిలో కిషోర బాలికలకు సోమవారం కుకునూరుపల్లి పిహెచ్‌సిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ముద్దాపూర్ సర్పంచ్ తూం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుబం ఆరోగ్యంగా సంతోషంగా ఉంటుందన్నారు. ఎవ్వరు కర్త హీనతతో బాధపడకూడదన్నారు. పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు.కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మాధవి, అంగన్‌వాడి టీచర్లు, అశ వర్కర్లు, అయాలు పాల్గొన్నారు.

## మానవాళికి నీరే జీవనాధారం : సర్పంచ్

**కొండపాక, మార్చి 23, ప్రభతవార్త :**

నీరు మానవాళికి ఎంతో ముఖ్యమైనదని సర్పంచ్ శిల్ప నర్సింలు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ రాబోవు తరాలకు నీటిని అందించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని కోరారు. నీటని వృదా చేయకుండా అదా చేద్దామంటు విద్యార్థులకు నీటి ప్రాముఖ్యతను వివరించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోడిత్యాల సంతోష్, ములుగు స్వామి, మైపాల్, దేవి భూపాల్, కంకానాల నర్సింలు, రాచకొండ నాని, బాలకృష్ణ, రాజు, పల్లిపాటి రాజు, ఈగ దుర్గయ్య పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి

**సిద్దిపేట, రూరల్, మార్చి 23 ప్రభాతవార్త :** భగత్‌సింగ్ జయంతి, వర్ధంతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్‌సింగ్ 96వ వర్ధంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరవలేనిదన్నారు. భగత్‌సింగ్ జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ పేరుపై దేశ యువత కోసం భగత్‌సింగ్ జాతీయ గ్యారెంటీ ఉపాధి చట్టాన్ని రూపొందించాలన్నారు. నేటి యువత భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో చైతన్యం కావాలని దేశంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై ఉద్య మాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఏఐటియూసి, ఏఐఎస్ఎఫ్ నాయకులు కిష్టాపురం లక్ష్మణ్, గజభీంకర్ బన్సీలాల్, మేడిశెట్టి శ్రీధర్, రామగల్ల నరేష్, భరత్, మోహన్, కనక బాబు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



లకుడారంలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

## రోడ్డు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి : సర్పంచ్

**కొండపాక, మార్చి 23, ప్రభాతవార్త :** రోడ్లు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతు ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ శిల్ప నర్సింలు, మాజీ వైస్ ఎంపిపి దేవి రవీందర్ అన్నారు. సోమవారం లకుడారంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్దిన చెందుతాయన్నారు. రూ॥ 4 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపటిన్టనట్లు వారు తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు చెత్త చెదారాన్ని రోడ్లపైన వేయకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన బత్తుల కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని స్నేహితులు అంతని కుటుంబానికి రూ.20,500 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001-02లో కరుణాకర్‌తో కలిసి 10వ తరగతి చదువుకున్నామని, అతను మృతిచెందడం బాధాకరమన్నారు. ఇలాంటి సమయంలో అతని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మాకు తోచినంత ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి స్వామి, దార రమేష్, ఎక్కలదేవి కనకయ్య, కొల్పుల హనుమంతు, ఎండి.యూనిస్, ఎండి.గౌస్‌పాషా, పెర్క శ్రీనివాస్, కరుణాసాగర్, అక్బర్‌బాషా ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**గజ్వేల్ టౌన్, మార్చి 23 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన రమేష్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60వేల చెక్కును ఆదివారం గ్రామ సర్పంచ్ మల్కగళ్ల కరుణాకర్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం అని, ఈ పథకం ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాచకొండ నర్సింలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై మూడు రోజుల కార్యశాల

**హుస్నాబాద్ టౌన్, మార్చి 23, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్(టాస్క్) సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23,24,25 తేదీలలో మూడు రోజుల కార్యశాల నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, అవి ఉద్యోగ సంపాదనకు ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఏ విధంగా నేర్చుకోవాలి, అలవర్చుకోవాలి, అనే అంశాల పైన ఈ కార్యశాలలో మహేంద్ర అండ్ మహీంద్రా కంపెనీ నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్ ఇందుర్తి మనోజ్ వివరిస్తారన్నారు. ప్రతీ విద్యార్థికి కమ్యూనికేషన్స్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ స్కిల్స్, ప్రొఫెషనల్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ స్కిల్స్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, స్కిల్స్ ఆన్ ఎథిక్స్ అండ్ మోరల్ వాల్యూస్, మొదలగు నైపుణ్యాలను పిల్లల్లో పెంపొందించడానికి ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## సివిల్ పోలీస్ కోచింగ్

**గజ్వేల్ టౌన్, మార్చి 23 (ప్రభాతవార్త):** రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్‌లో సివిల్ పోలీస్ కోచింగ్ ఇస్తున్నట్లు నీల చంద్రం తెలిపారు.పోలీస్ ఉద్యోగాన్ని లక్ష్యంగాపెట్టుకున్న బాలురు, బాలికలకు రాబోతున్న పోలీస్ నోటిఫికేషన్స్‌కి సిద్ధం చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కోచింగ్‌లో క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే రాత పరీక్షలకు అవసరమైన సబ్జెక్టులపై నిపుణులైన ట్రైనర్లు మార్గదర్శకత్వం వహిస్తూ నాణ్యమైన బోధన అందిస్తున్నారని తెలిపారు. ఆర్మీ నేవిలో చేరాలనుకునే అభ్యర్థులు ఏప్రిల్ 1 వరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాలని కోరారు. అనుభవజ్ఞులైన మాజీ సైనికుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు మంచి స్పందన లభిస్తుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 8290694814, 9133461800 నెంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**ABR.CF NO : 147 OF 2025**

Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KKPS26F-21, KPHBCAO Branch. ...DISPUTANT
AND
**Mr. Mahender Bayyarapu & OTHERS ...OPPONENTS**
To,
**1. Mr. Mahender Bayyarapu,** S/O. Govind Rao, Aged About : 49 Years, Occ: Business, Sriram Enterprises Flexible Packing, Patancheru, Medak, Telangana. R/O: H No 14-89, Sri Ram Nagar Colony, Patancheru, Sangareddy, Telangana, India, 502319.
**2. Mr. Singamsetty Kiran Kumar,** S/O. Vishwanatham, Aged About :47 Years, Occ: Business, Prop: Vidya Printers Patancheru, Sangareddy, Telangana. R/O: Flat No- 302, Rama Residency, Raghavendra Colony, Beeramguda, Sangareddy, Telangana, India, 502032.
**3. Mr. Harshavardhan Reddy Dhannaram,** S/O Jaipal Reddy, Aged About :32 Years, Occ: Business, Unique Graphics Ebbanoor, Kv Rangareddy, Telangana. R/O:H No 1-19, Ebbanooru, Karvelli, Vikarabad, Telangana, India, 501121.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 10,269/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **07-04-2026 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
**J. SRINIVAS REDDY, ADVOCATE,** Hyderabad.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**ABR.CF NO : 259 OF 2025**

Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KKPT02J-35, KPHB CAO Branch. ...DISPUTANT
AND
**Mr. PRASADA RAO DADI & OTHERS ...OPPONENTS**
To,
**1. Mr. Prasada Rao Dadi,** S/O. Venkatrmana, Aged About : 39 Years, Occ: Assistant Manager, Emp Id No. Cst155, Qc Department, Neotiss Limited Isnapur, Patancheru, Medak District, Telangana R/O: Plot No. 84, Block B, Siddartha Enclave, Patelguda, Ameenpur, Sangareddy, Telangana, India, 502032.
**2. Mr. Mangalasetti Srinivasa Rao,** S/O. Appa Rao, Aged About :45 Years, Occ: Assistant Manager Ppc. Emp Id No. 100497, Nuevosol Energy Pvt Ltd, Plot No. 15, 1st Floor, Mahi Towers Shilpi Enclave, Madhapur, Hyd, T S. R/O: Plot No. 296, 297, 298, Flat No. 302, Vandanapur Colony, Sneha Residency, Road No 09, Ameenpur, Sangareddy, Telangana, India, 502032.
**3. Mr. Prabandala Vinod Kumar,** S/O. Rammmurthy, Aged About :46 Years, Occ: Technician - I, Emp Id No. 00005633, Bharat Dynamics Limited, Konkurs - M Division, Bhanur, Sangareddy, Telangana. R/O: H.No. 468, Near Hanuman Temple, Huda Colony, C N R, Hyderabad, Telangana, India, 500050.
**4. Mr. Naga Babu Chodagam,** S/O. Adinarayana, Aged About :40 Years, Occ: Sr Engineer, Emp Id No. Cst242, Neotiss Limited, Quality Department, Isnapur, Patancheru, Medak District, Telangana R/O: H.No. 25-36, 4/A, Mallikarjuna Nagar, Rc Puram, Medak, Telangana, India, 502032.
**5. Mr. Gorre Lakshmaiah,** S/O. Chandra Shekar, Aged About :39 Years, Occ: Fitter, Emp Id No. Cst177, Tooling Department, Neotiss Limited, Pashamylaram, Ida Isnapur Vill, Patancheru Manda.l Sangareddy, Ts . R/O: Plot No. 77 Kakatiya Nagar, Ashoknagar, Rc Puram, Sangareddy, Telangana, India, 502032.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 95,734/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **07-04-2026 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
**J. SRINIVAS REDDY, ADVOCATE,** Hyderabad.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**ABR.CF NO : 270 OF 2025**

Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KKPT25F-29, KPHB CAO Branch. ...DISPUTANT
AND
**Mr. SURYA SAI PRAKASH & OTHERS ...OPPONENTS**
To,
**1. Mr. Sura Sai Prakash,** S/O. Bhoopathi Rao, Aged About : 36 Years, Occ: Business, Sri Mobiles Sri Mobiles, Gajwel Main Road, Siddipet, Telangana. R/O: H No. 8-117/1, Annapurna Rice Mill Road, Gajwel, Siddipet, Medak, Telangana, India, 502278.
**2. Mr. Gudala Jithan,** S/O. Ravinder, Aged About :30 Years, Occ: Business, Sri Vidya Book Depot, Main Road, Gajwel, Siddipet, Telangana. R/O: H No. 8-136, Gajwel, Vasavi Nagar, Siddipet, Telangana, India, 502278.
**3. Mr. Jahangeer Ahmad Mohd,** S/O. Muneer Ahmad, Aged About :41 Years, Occ: Business, M M Care Medical & General Stores, Gajwel, Siddipet, Telangana. R/O: H.NO: 6-100, Vidya Nagar, Near St Hostel, Gajwel, Siddipet, Telangana, India, 502278.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs. 65,985/-.** You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **07-04-2026 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
**J. SRINIVAS REDDY, ADVOCATE,** Hyderabad.



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## భగత్ సింగ్‌కు ఘన నివాళులు

**బెజ్జంకి, మార్చి 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం కోసం గొప్ప పోరాటం చేసిన విప్లవవీరుడు భగత్ సింగ్ అన్నారు. నేటి యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయి కృష్ణ, భువనగరి లింగం, ఎమ్మార్పీఎస్ నాయకులు బోనగిరి చంద్రం, బోనగిరి కనకయ్య, చింతకింద ఎల్లయ్య, ఆటో యూనియన్ నాయకులు ఐలయ్య, పరశురాములు,చిరంజీవి, రాజు, గ్రామ పంచాయతీ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో**

అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ రాజ్ గురుసుగుదేవ్‌ల 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేని మహేష్ మాట్లాడుతూ ధైర్యానికి ప్రతీక దైశ భక్తికి ప్రతిరూపం ధీరత్వానికి మారు పేరు భగత్ సింగ్ అన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ప్రతినిధులు బోనగిరి శ్రావణ్, రొడ్డ చరణ్, రావుల రాజు, చిలుముల శ్రీనివాస్, బండిపెల్లి సాయి వర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో...**




భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కొండాపూర్, మార్చి 23 ప్రభాతవార్త :** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం మండల కార్యదర్శి కె.రాజయ్య పేర్కొన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బాబురావు, ఆసిఫ్‌అలీ, నాయకులు అనిల్, వెంకయ్య పాల్గొన్నారు.

**సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...**

**గజ్వేల్, మార్చి 23 (ప్రభాతవార్త):** స్వాతంత్ర్య పోరాటంలో చిరు ప్రాయంలోనే ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు సుకుదేవ్‌ల వర్ధంతిని సోమవారం సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్‌లోని ఇందిరాపార్కు చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్‌వలీ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే భగత్‌సింగ్‌కు ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, పొట్టెల స్వామి, నాగరాజు, కనకయ్య, సాధక్, శేఖర్, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడినడ, వెంకటేష్, మహబూబ్, కనకరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు, యుటిఎఫ్ నాయకులు

## కేతకి సంగమేశ్వరుడి హుండీ లెక్కింపు

**-46 రోజులకు 24లక్షల 38వేల ఆదాయం**


కేతకి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరుడి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా చెల్లించుకున్న హుండీ ఆదాయం 46 రోజులకుగాను 24లక్షల38వేల870 రూపాయలు సమకూరినట్లు ఆలయ బాధ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్, ఆలయకమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ఈఓ శివరుద్రప్ప, ధర్మకర్తలు మల్లికార్జున్‌పాటిల్, మల్‌శెట్టి, నవాజ్‌రెడ్డి, శివకుమార్, మల్లప్ప, లక్ష్మినర్సింలు, బసయ్యస్వామి, ఎస్‌ఐలు క్రాంతికుమార్‌పాటిల్, నారాయణ, శ్రీఅభినందన పారకమణి నరసింహా, శ్రీరామసమితిసేవ సంగారెడ్డి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలే ధ్యేయంగా అభివృద్ధి పనులు

**-మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్**


సిసి రోడ్ నిర్మాణం ప్రారంభిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 23, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీపరిధిలో అభివృద్ధిపనులు వేగంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ తెలిపారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వవార్డులో సిఆర్‌ఆర్ గ్రాంట్ 2023-24 కింద సుమారు రూ.25 లక్షల అంచనావ్యయంతో చేపడుతున్న సిసిరోడ్ల నిర్మాణపనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ పొన్నాల ప్రమీల ఆధ్వర్యంలో చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వైస్‌చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, వార్డు కౌన్సిలర్లు అభిశెట్టి రాజశేఖర్, గోకర్ నిర్మల, మేడిపల్లి మురళి, బెంబడి సంజీవరెడ్డి, మూడు చింతల నరేందర్‌రెడ్డి, కత్తుల రమేష్, సద్ది జైపాల్‌రెడ్డి, సురభి కుమార్‌గౌడ్, నర్సంపల్లి రాజిరెడ్డి, బ్యాగరి లక్ష్మీ, గిద్దె విజయలక్ష్మి, శ్రీచూర్ణం చక్రపాణి, వివిధపార్టీల నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సారెడ్డి వెంకట్రాంరెడ్డి, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, తుపాకుల రాజు, షేక్ హుస్సేన్, మంద భాస్కర్‌రెడ్డి, చప్పటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుదేరాలో సిసి రోడ్డు పనులు ప్రారంభం


బుదేరాలో సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచి మల్లేశం

**మునిపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:**
మునిపల్లి మండలం బుదేరాలోని ఐదవ వార్డులో సోమవారం సర్పంచి కోల్కుందె మల్లేశం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వుండటానికి సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామస్థులకు తనవంతు సేవచేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి సయ్యద్ ఇస్మాయిల్ రహీమ్, వీరారెడ్డి, నాగరాజు, రాంరెడ్డి, రాము, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కోర్పోలులో ముగిసిన క్రికెట్ క్రీడలు

**-హాజరైన మాజీచైర్మన్ మఠం బిక్షపతి**



క్రికెట్ టోర్ని విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**చౌటకూరు, మార్చి 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కోర్పోలు గ్రామంలో గత మూడురోజులుగా కొనసాగుతున్న కెపిఎల్ ప్రీమియర్‌లీగ్ సీజన్-3 క్రికెట్ క్రీడోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, బిఆర్‌ఎస్ యువత రాష్ట్రనాయకులు ఉదయ్, బాబు మోహన్, పట్లోళ్ల విజయ భాస్కర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై టోర్నీ విన్నర్‌గా నిలిచిన క్విన్ ఆఫ్ జాన్సీ11 జట్టుకు 20వేల నగదు, రన్నర్‌గా నిలిచిన సూర్యవంశీ జట్టుకు 10వేల రూపాయల బహుమానాలను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచి బచ్చుగూడెం సునీత ప్రవీణ్‌రెడ్డి, నాయకులు సార సంజయ్‌కుమార్, కె.మురళీధరరెడ్డి, పుట్టి మోహన్‌ముదిరాజ్, శివ శంకర్, మల్లారెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను స్పూర్తిగా తీసుకుందాం

**-చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్**


భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 23, ప్రభాతవార్త:**
భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్‌కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో భగత్‌సింగ్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులతోకలిసి చైర్మన్ పూలమాలలు వేసి గౌరవ నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, వార్డు కౌన్సిలర్లు మూడుచింతల నరేందర్‌రెడ్డి, అభిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి, కత్తుల రమేష్, పొన్నాల ప్రమీల, సద్ది జయపాల్‌రెడ్డి, బ్యాగరి లక్ష్మి, నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సారెడ్డి వెంకట్రాంరెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, మద్ది శేఖర్‌రెడ్డి, బ్యాగరి కృష్ణ, దాసరి ఆంజనేయులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలపరిషత్ ముందు పారిశుధ్య కార్మికుడి ధర్నా

**-4 నెలల జీతం చెల్లించాలని కార్మికుడి డిమాండ్**
**-జీతం ఇవ్వకుంటే కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటాం**


మండల పరిషత్ ముందు పారిశుధ్య కార్మికుడి ధర్నా దృశ్యం

**సిర్గాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని మండలపరిషత్ కార్యాలయం ముందు మండలపరిధిలోని గోసాయిపల్లిగ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు ఎర్రోళ్ల బాలయ్య తన కుటుంబసభ్యులతో కలిసి బకాయిపడ్డ జీతంకోసం సోమవారం కార్యాలయం ముందు ధర్నాచేశాడు. ఈసందర్భంగా కార్మికుడు బాలయ్య మాట్లాడుతూ గ్రామంలో 850మంది జనాభా ఉండగా తానొక్కడినే గ్రామానికి సేవలు అందిస్తున్నానని, తనపై కక్షగట్టి గ్రామసర్పంచి తనకు జీతం ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. ఎంపిడిఓ, ఎంపిఓలు స్పందించి తనకు రావాల్సిన జీతాన్ని ఇప్పించేలాచూడాలని, జీతం ఇప్పించకుంటే కుటుంబసభ్యులతో కలిసి ఆత్మహత్యచేసుకుంటామని హెచ్చరించాడు.

## రిపేర్ పేరుతో ఓలా ఎలక్ట్రిక్ వినియోగదారులకు ముప్పుతిప్పలు

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య**
**-ఓలా ఎలక్ట్రిక్ యాజమాన్యం నిర్వాకం**
**-ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీ కంపెనీ ముందు సిపిఎం నిరసన**


నెలలుగడుస్తున్నా రిపేర్‌చేయని ఓలాస్కూటర్ బ్రోచర్ చెబుతున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 23, ప్రభాతవార్త:**
ఓపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకోసం ఈవి వాహనాలను ప్రోత్సహిస్తుంటే రిపేర్ పేరుతో గత ఏడునెలలుగా కస్టమర్లను ఓలా ఎలక్ట్రిక్ యాజమాన్యం ముప్పుతిప్పలుపెట్టడం విస్మయానికి గురిచేస్తుందని, ఇదేమని అడిగితే సరైన సమాధానం చెప్పేవారేలేరని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య ఓలా యజమాన్యంపై మండిపడ్డారు. సోమవారం పటాన్‌చెరు పారిశ్రామికవాడలోగల ఓలా టెక్నాలజీ కంపెనీ (ద్విచక్ర వాహనాల సర్వీస్ సెంటర్)ముందు సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో వినియోగదారులకు మద్దతుగా ఆందోళనచేపట్టారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ.. ఓలా యజమాన్యం వినియోగదారులను నానా ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇక్కడికివచ్చే కస్టమర్లకు సరైనసమాధానం కూడా చెప్పకపోవటం దారుణం అని అన్నారు. 7నెలలవుతున్నా, రిపేర్‌కు ఇచ్చిన ఈవీ బైక్‌ను వినియోదాలకు రిపేరుచేసి ఇవ్వడంలేదని, ఏడు నెలల నుంచి తమ చుట్టూ తిప్పుకుందని, సమాధానం కూడా చెప్పడం లేదని, అక్కడ బాధ్యత వహించే అధికారులు ఎవరూ లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఓలా యజమాన్యం నిర్వాకం, నిర్లక్ష్యంవల్ల వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పారిశ్రామికవాడలో పరిశ్రమల మధ్య ఓలా సర్వీస్ సెంటర్‌కు అసలు అనుమతులున్నాయా అని ప్రశ్నించారు. తక్షణమే జిహెచ్‌ఎంసి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు స్పందించి వెంటనే తనిఖీలు చేపట్టాలని ఈసందర్భంగా ఆయన డిమాండ్‌చేశారు. వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తూ, రిపేరుచేసి ఇవ్వడానికి 7నెలలు ఎలా పడుతుందని ఆయన ప్రశ్నించారు. వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఓలా యజమానిపై కఠినచర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వినియోగదారుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి శ్రీనివాస్‌రెడ్డి విరాళం

**రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలంలోని న్యూ ఎంఐజి ఫేస్-2, విద్యుత్‌నగర్, తెల్లాపూర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయాల కమిటీ సభ్యులకు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి 51 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు విరాళం ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. విరాళం అందచేసిన దాత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి కమిటీ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాత్రి 9 గంటల బస్సు హామీ ఏమైంది..?

**-ప్రజల ఇబ్బందులు మంత్రి పట్టించుకోవాలి**
**-బిఎస్పీ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్**

**హుస్నాబాద్ రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:**
హుస్నాబాద్‌పట్టణానికి హన్మకొండ నుండి రాత్రి 7:30 తర్వాత చివరిబస్సు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ సుదూరప్రాంతాలనుంచి వచ్చే రైలు ప్రయాణికులు, అలాగే వివిధపనులనిమిత్తం వరంగల్, హన్మకొండ, ఖమ్మంప్రాంతాలకు వెళ్లినవారు తిరిగి హుస్నాబాద్ చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి చివరిబస్సు వెళ్లిపోయిన తర్వాత ప్రయాణికులు తప్పనిసరిగా లాడ్జీలలో వెయ్యిరూపాయల వరకు కిరాయిచెల్లించి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఎన్నికల సమయంలో తాను గెలిస్తే హన్మకొండనుండి హుస్నాబాద్‌కు రాత్రి 9 గంటలకు చివరిబస్సు ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, ఇప్పటివరకు ఆహామీ అమలుకాలేదని విమర్శించారు. గతంలో ఈ సమస్యను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, పరిష్కారం కాలేదన్నారు. ఇటీవల హుస్నాబాద్ డిపో నుండి ఆదిలాబాద్ వెళ్లే మూడు కొత్తబస్సులు హన్మకొండ మార్గంద్వారా నడుస్తున్నాయని సమాచారం ఉందని, అవి కరీంనగర్ మార్గం ద్వారా నడిపితే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుందని సూచించారు. అలాగే బస్సుల టైమింగ్‌లలో కూడా క్రమబద్ధీకరణ అవసరమని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఒకే సమయంలో రెండు మూడు బస్సులు వెళ్తుండగా, మధ్యలో ఎక్కువ గ్యాప్ ఉంటోందని, కనీసం అరగంటకు ఒకబస్సు ఉండేలా టైమింగ్‌లు ఏర్పాటుచేయాలని కోరారు. అదేవిధంగా హుస్నాబాద్‌బస్‌డిపోనుండి తిరుపతి, భద్రాచలం, శ్రీశైలం దేవాలయాలవంటి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపాలని స్థానిక ప్రయాణికులు కోరుతున్నారన్నారు.

# సీతారాముల కల్యాణానికి రారండి

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**
**-శ్రీకోదండ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్**


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి 23, ప్రభాతవార్త:**
శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఈ నెల 25వ తేది నుండి 29వ తేది వరకు పటాన్‌చెరుడివిజన్ పరిధిలోని శ్రీకోదండసీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఆదివారం ఉదయం దేవాలయం ఆవరణలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీకోదండసీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రజలు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఐదురోజులపాటు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 27వ తేదీన వేలాదిమంది భక్తుల సమక్షంలో అభిజిత్ లగ్న సుముహూర్తమున శ్రీసీతారామచంద్రస్వామివారి కళ్యాణమహోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ భారీసంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతంచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ విజయ్‌కుమార్, అర్చకస్వామి నరసింహచార్యులు, సీనియర్ నాయకులు కుమార్‌యాదవ్, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొనటం జరిగింది.

## ఎంపి రఘునందన్‌రావు ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అభివృద్ధి

**-గుమ్మడిదల మండల బిజెపి నాయకులు**


ఎంపి రఘునందన్‌రావును కలిసిన మండల బిజెపి అధ్యక్షుడు

**గుమ్మడిదల, మార్చి 23, ప్రభాతవార్త:**
మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా గుమ్మడిదల మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు కావలి ఐలేష్, పలుగు గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, యాదగిరి మాట్లాడుతూ, ప్రజాసేవలో ఆయన చూపుతున్న కృషి అభినందనీయమని కొనియాడారు. మెదక్ పార్లమెంటు నియోజకవర్గం కేంద్ర నిధులతో అభివృద్ధిలోకి తీసుకువస్తున్న ఘనత రఘునందన్‌రావుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ మండలాధ్యక్షులు పంకజ్ రోగుడే, మండల ఎస్టీ గిరిజన మోర్చా అధ్యక్షులు శంకర్‌నాయక్, శరత్ తదితరులు పాల్గొని ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సదాశివపేటలో శనగల కొనుగోలు కేంద్రం



కొనుగోలుకేంద్రం ప్రారంభిస్తున్న సిడిసి చైర్మన్ రాంరెడ్డి

**సదాశివపేట, మార్చి 23, ప్రభాతవార్త:**
సోమవారం ఉదయం 12 గంటలకు మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా నాఫెడ్ వారిచే శనగల కొనుగోలుకేంద్రం డిసిఎంఎస్ రైతు సేవాకేంద్రం సదాశివపేట్ నందు సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవము గావించినారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ, ఎఎంసి వైస్‌చైర్మన్, కంది కృష్ణమండల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సిద్ధన, మార్కెట్ డైరెక్టర్స్, శివకుమార్, యూసుఫ్, మంజీర రైతుసంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, కిసాన్‌సంగ్ అధ్యక్షులు నరసింహరెడ్డి, రైతుసంఘం నాయకులు రవీందర్, వెంకట్రావ్, రాంరెడ్డి, డిసిఎంఎస్ స్టాఫ్, రైతులు, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియాలో స్థానికులకే ఉపాధి

**-బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి**

**రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:**
ఇండస్ట్రియల్ ఏరియాలో స్థానికయువతకు శిక్షణ ఇప్పించేందుకు ఇన్స్టిట్యూట్‌లను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం శాసనమండలిలో అంజిరెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమంకోసం ప్రత్యేక పాలసీని రాష్ట్రప్రభుత్వం రూపొందించాలని సూచించారు. కర్మాగారాల యాజమాన్యాలతో మాట్లాడి నేరుగా ఇన్సూరెన్స్ పాలసీని తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గతంలో కేటాయించిన భూముల్లో పరిశ్రమలు పూర్తిస్థాయిలో ఏర్పాటుచేయలేదని, సదరు భూములను ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలన్నారు. పటాన్‌చెరులో పరిశ్రమలు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం దాదాపు 150ఎకరాల ప్రభుత్వభూమిని కేటాయించినా అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. పరిశ్రమలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీ, బిసి, యువతకోసం రాయితీలను ఇవ్వాలని అంజిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవకమిటీ కన్వీనర్‌గా శ్రీనివాస్

**జహీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వజయంతి 2026 ఉత్సవకమిటీ కన్వీనర్‌గా డి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారంరాత్రి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఆయా దళితసంఘాలు, ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు సమావేశమయి ఉత్సవకమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా డి.శ్రీనివాస్(గడి), కోశాధికారిగా డి.కృష్ణ (రంజోల్)లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ బి.నర్సయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.గోపాల్, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ ఎల్ జనార్ధన్, రిటైర్డ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.అశోక్, అంబేద్కర్ స్టడీసర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య, గౌతం, రాంచందర్, భీంవంశీ, నాయకులు కె.బిచ్చయ్య, విఆర్ఓ అశోక్, మచ్చేందర్, ముకుందు, మాల ఉద్యోగులసంఘం నాయకులు గుంజోటి బాలయ్య, రాంతీర్థం నర్సింలు, బిఎస్ నాయకులు నర్సింలు, సమతా సైనిక్‌దళ్ నాయకులు బాలరాజు, రవికుమార్, మాలమహానాడు నాయకులు డి.ఇస్మాలప్ప, అంబేద్కర్ యువజనసంఘం నాయకులు బి.మచ్చేందర్, వై.శ్రీనివాస్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల27న పూర్తిస్థాయికమిటీ, వివిధ కార్యక్రమాల నిర్వహణకు సబ్ కమిటీలను సాయంత్రం 6 గంటలకు ఏర్పాటుచేసేందుకు సమావేశం అవుతామని కన్వీనర్ డి.శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రసాయనశాస్త్రంలో ఎస్‌ఆర్.జితేష్‌కుమార్‌కు పిహెచ్‌డి

**పటాన్‌చెరు, మార్చి 23, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్రవిభాగం పరిశోధక విద్యార్థి ఎస్‌ఆర్.జితేష్‌కుమార్ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. హైఫనేటెడ్ విశ్లేషణాత్మకపద్ధతులు, క్యూబిడి వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్‌లలో కొత్తమలినాల నిర్ధారణ, ధ్రువీకరణ చేసి, ఆయన సిద్ధాంతవ్యాసాన్ని సమర్పించారు. ఈపరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్రవిభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డా.జితేష్‌కుమార్ పిహెచ్‌డికు అర్హతసాధించడంపట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్‌ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియాబేగం, పలువిభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

## విప్లవవీరులకు ఎఐటియుసి నాయకుల నివాళులు


విప్లవవీరులకు నివాళులు అర్పిస్తున్న ఎఐటియుసి నాయకులు

**పుల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన పుల్‌కల్‌లో సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో విప్లవవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 9వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విప్లవవీరుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాములు, అనంతయ్య, నర్సింలు, లక్ష్మీ, శాంతమ్మ, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మనూర్‌లో విప్లవవీరుల వర్ధంతి


భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

**మనూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన మనూర్‌లో సోమవారం విప్లవవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విప్లవవీరుల చిత్ర పటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు అశోక్, సతీష్, ఇసాక్, విద్యార్థులు, యువకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన

**న్యాల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కల్బేమల్ గ్రామంలో సోమవారం మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించి ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరానికి గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల ప్రజలు చేరుకుని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వైద్యపరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైనవారిని గుర్తించి శస్త్రచికిత్సలకోసం ఏర్పాటుచేసిన ప్రత్యేకవాహనంలో హైద్రాబాద్‌లోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమూల్య, డాక్టర్ షేక్ గౌస్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఆనందిత, క్యాంప్ ఇంచార్జి వెంకట్, దతుత, దేవదాస్, నర్సింగ్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు


బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**సిర్గాపూర్, మార్చి 23, ప్రభాతవార్త:**
శాసనసభ ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మండల బిజెపి నాయకులు శంకర్‌పాటిల్‌తోపాటు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసుతాణాకు తరలించారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్‌రావు, మండల యూత్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవాడలో ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి


భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 23, ప్రభాతవార్త:**
భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పాశమైలారం పారిశ్రామికవాడలో సిఐటియు ఆధ్వర్యంలో బిపిఎల్ చౌరస్తా వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర వర్కింగ్‌కమిటీ సభ్యులు అతిమేల మానిక్ పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కిర్బీ, పార్లే, ఎనర్జీ, సువెన్ యూరోపియన్ల ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు సుధాకర్, రాజు, శాంతకుమార్, ఇండస్ట్రియల్ క్లస్టర్ నాయకులు జైపాల్, వెంకటేష్, దుర్గేష్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.